'టన్ను చెరుకుకు పావుకిలో చక్కెర ప్రోత్సాహకం'

చెరుకు రైతుకు పంచదార పంపిణీ చేస్తున్న ఎండీ నామా కృష్ణయ్య

కూసుమంచి (నేలకొండపల్లి), మార్చి 13: తమ కర్మాగారానికి చెరుకు సరఫరా చేస్తున్న రైతులకు ప్రోత్సాహకం అందించాలని నిర్ణయించినట్లు రాజేశ్వరపురం చక్కెర ఫ్యాక్టరీ ఎండీ నామా కృష్ణయ్య తెలిపారు. టన్ను చెరుకుకు 250 గ్రాముల చక్కెరను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీలో బుధవారం నిర్వహించిన రైతులకు చక్కెర పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీ నష్టాల్లో ఉన్ననప్పటికీ కార్మికులకు, రైతులకు ఎలాంగి నష్టమూ వాటిల్లకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఫ్యాక్టరీ బాధ్యులు కోటయ్య, వెంకటేశ్వర్లు, అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

'న్యూవిజన్'లో వార్షిక క్రీడా మహోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న న్యూవిజన్ అకడమిక్ డైరెక్టర్ కార్తీక్

ఖమ్మం అర్బన్, మార్చి 13: ఖమ్మంలోని న్యూవిజన్ పాఠశాలలో ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విభాగం వార్షిక క్రీడా మహోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పీ.కీర్తి మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించడానికి అన్ని క్రీడాంశాల్లో ఏటా ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, ప్రిన్సిపాల్ అబాద్‌అలీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో 'హార్వెస్ట్' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం అర్బన్, మార్చి 13: జూనియర్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి గురువారం తెలిపారు. 8 మంది విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ రవిమారుత్, సీఐ మోహన్‌బాబు అభినందించారు.

'శ్రీచైతన్య'లో ఫ్యామిలీ ఫెస్ట్

ఖమ్మం అర్బన్, మార్చి 13: ఖమ్మంలోని శ్రీచైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో గురువారం ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ.. పిల్లలు చిన్నతనం నుంచే వినయ విధేయతలను అలవర్చుకోవాలని సూచించారు. డీజీఎం చేతన్‌మాధుర్, ప్రిన్సిపాల్ శర్మ పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు హోలీ వేడుకలు

ఖమ్మం: త్రివేణిలో.. , ఖమ్మం: స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో..

ఖమ్మం అర్బన్, మార్చి 13: ఖమ్మం నగరంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్మార్ట్‌కిడ్జ్‌లో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, త్రివేణిలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. హోలీ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు.

భరత్ విద్యాసంస్థల్లో..

మధిర, మార్చి 13: స్థానిక భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్‌లో హోలీ వేడుకలను గురువారం జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొరు రంగులు చల్లుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, హెచ్‌ఎం జగ్గుల కోటేశ్వరరావు, టీ.ఉమ, ఐఐటీ డీన్ కటికల రవీందర్‌రెడ్డి, బెల్లంకొండ స్రవంతి, ధనుష్య, ప్రశాంతి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మం: స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో.. మధిర: భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్‌లో..

కుమ్మర మొల్లమాంబకు నివాళి

వైరాటౌన్, మార్చి 13: తొలి తెలుగు కవయిత్రి కుమ్మర మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గుమ్మడిదల వెంకటనారాయణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంగెపు కృష్ణ, ఇనగంటి ప్రసాద్, విలాసాగరం నరేష్, దరిపల్లి మధు, గుడిమెట్ల రవి, బాడిశ రవిచరణ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **VADITYA SAI** S/o.Hamu, **Aged : 26**Years, Occ : Cooli, **R/o.** Srirama Nursery, Gattugudem Village, Dammapeta Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SCHEDULE OF THE PROPERTY

AC sheet roofed house bearing H.No.4-31 (Assessment No.332) with a plinth area of 354 Sq.feet in the house site of an extent of 283-55 Sq.yards of 237.37 Sq.Meters situated at Lokya thanda, Nelapatla Revenue Village, Kusumanchi Mandal, Khammam District, SRO Limits of Kusumanchi bounded by : **EAST:** House of B Venkanna, **WEST:** Gramapanchayath Road, **NORTH:** Houses of V Srinu and B Venkanna, **SOUTH :** House of V Hamu.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt.:12.03.2025

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయింపకొని **షేక్ రఫీ,** S/o: **మదార్ సాహెబ్ @ మదర్,** వయస్సు: 25సం॥లు, నివాసం: భాజీపురం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనైనా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు కదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిష్ట్రార్ వారి పరిధి, మధిర మండలం, ఆత్కూరు రెవిన్యూ భాజీపురం గ్రామములో గల 240 చ॥గజములు విస్తీర్ణముగా స్థిరాస్తి స్థలము, మరియు ఇట్టి స్థలములో గల ఇంటి నెం. 4-18/1 (అసెస్మెంట్ నెం.114)గా గల ఇంటి యొక్క ఎ.సి.సి. కట్టుబడి విస్తీర్ణము:430.50 చ॥అడుగులు, టాయిలెట్స్ యొక్క ఎ.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 61.75 చ॥అడుగులు, **దాక్యుమెంట్:** 3237/2024, ఇట్టి ఇంటికి కట్టుబడులు, వగైరాలతో సహా గల ఆస్తికి హద్దులు : **తూర్పు:** షేక్ అక్బల్ గారి ఇల్లు, **దక్షిణము :** షేక్ పర్వీన్ గారి స్థలం, **పడమర:** షేక్ బానోబీ గారి ఇల్లు, **ఉత్తరము :** గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్:9848022542

'దీక్షలు విరమించండి.. ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం'

సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు

సత్తుపల్లిటౌన్, మార్చి13: సైలోబంకర్ సమస్యను అర్థం చేసుకున్నామని, దీక్షలు విరమిస్తే ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కిష్టారం అంబేద్కర్‌నగర్‌లో సైలోబంకర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన సందర్శించారు. మీ వినతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను సింగరేణి సీఎండీ బలరాంనాయక్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను సత్వరం ఒక పరిష్కారం వచ్చేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సైలోబంకర్ సమస్యపై మొదటి నుంచి ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రస్తావించారన్నారు. మీ కోసం ప్రభుత్వంతోనైనా గట్టిగా చర్చిస్తామని, మాపై నమ్మకం ఉంటే రిలేనిరాహార దీక్షలు విరమించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం షాలేంరాజు, పీఓలు ప్రహ్లాద్, నరసింహారావు, స్థానికులు పాల్గొన్నారు.

అవసరమైతే సీఎంతో చర్చిస్తాం- మంత్రి తుమ్మల

సైలోబంకర్ సమస్యను పరిస్కరించేందుకు సీఎండీతో కలిసి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు మాట్లాడుతామని, మాతో పరిష్కారం కాకపోతే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అయినా పరిష్కరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరారావు అన్నారు. గురువారం మంత్రి తుమ్మల నివాసంలో కిష్టారం సైలోబంకర్ బాధితులు వెళ్లి ఆయనను కలిశారు. దీక్షలను విరమించాలని కోరారు. దీక్షలు విరమించేది చర్చించుకొని శనివారం చెబుతామని సింగరేణి డైరెక్టర్ మంత్రి తుమ్మలకు అంబేద్కర్ కాలనీవాసులు చెప్పారు.

గ్రూప్-2లో ఉద్యోగాన్ని సాధించిన సుధాకర్‌రావు

మందలపు సుధాకర్‌రావు

మధిర, మార్చి 13: ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో మండలంలోని దేశినేని పాలెం గ్రామానికి చెందిన మందలపు సుధాకర్‌రావు గ్రూప్-2 ఉద్యోగాన్ని సాధించాడు. ఫలితాల్లో 397 ర్యాంకు సాధించి రాష్ట్రంలోనే 74వ ర్యాంక్ సాధించారు. సుధాకర్ రావు ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డు అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు కష్టం, ఫ్రెండ్స్ ప్రోత్సాహంతోనే తాను ఇది సాధించినట్లు ఆయన తెలిపారు.

రేపటి నుంచి భీమ్ దీక్ష

భీమ్ దీక్ష ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ

తిరుమలాయపాలెం, మార్చి 13: ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు నేలకొండపల్లిలోని బౌద్ధస్తూపం వద్ద చేపట్టే భీమ్ దీక్షను జయప్రదం చేయాలని ప్రజలకు స్వేరో జిల్లా నాయకుడు ఐలపొంగు వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రామకృష్ణ భీమ్ దీక్ష ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీవీ రామన్, చీమ భూపాల్, నుకతొట్టి సాల్మన్‌రాజు, కొమ్ము రమేశ్, పోలెబోయిన వెంకటేశ్వర్లు, లింగంపల్లి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వున్నం రాజశేఖర్ పాల్గొన్నారు.

బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్‌లో ఉచిత శిక్షణ

ఖమ్మం రూరల్, మార్చి 13: బ్యూటీ ఫార్లల్ మేనేజ్‌మెంట్‌లో భారతీయ స్టేట్ బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాది శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణా కేంద్రం నిర్వాహకుడు వెంకటేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్‌రోడ్డు తరుణి హాట్‌లో ఈనెల 21వ తేదీ నుంచి శిక్షణ ఇస్తామన్నారు. కోర్స్ వ్యవధి 30రోజులు ఉంటుందని, శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యం, శిక్షణ అనంతరం టూల్ కిట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్ 7842295972, 9000893352లో సంప్రదించాలని కోరారు.

500 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

కొణిజర్ల, మార్చి 13: మండలంలోని తనికెళ్ల గ్రామ సమీపంలో దాబా హోటల్ వద్ద రెండు లారీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.12 లక్షల విలువైన 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సివిల్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఏన్కూరు ప్రాంతం నుంచి ఒక లారీ, వైరా, తల్లాడ వైపు నుంచి మరో లారీలో రేషన్‌బియ్యం తరలిస్తుండగా స్థానికుల సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించారు. పట్టుకున్న లారీలను కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి లారీలను సీజ్ చేశారు. దాడుల్లో టాస్క్ ఫోర్స్ డీఎస్పీ అంజయ్యయాదవ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వసంతకుమార్, సిబ్బంది, సివిల్ సప్లై అధికారులు వెంకటేశ్వర్లు, సాయికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో ఎద్దుల బండలాడుగు పోటీలు

వేంసూరు, మార్చి13: శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా దివంగత గొర్ల సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని కందుకూరు గ్రామంలో గురువారం ఎద్దుల బండలాడుగు పోటీలను రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటఅప్పారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు సత్యనారాయణరెడ్డి, కొప్పుల వెంకటేశ్వరరెడ్డి, తెలగారపు చెన్నారావు, బూరుగు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

కొణిజర్ల, మార్చి 13: మండలంలోని తనికెళ్లలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే వారోత్సవాల్లో భాగంగా కళాశాలల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రజిత, ఇన్‌చార్జి వైస్ ప్రిన్సిపాల్ బీ.రాజేశ్వరి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కే.ఐశ్వర్యరాణి, సీజీసీ కోఆర్డినేటర్ కే.రజిని, అధ్యాపక బృందం అభినందించారు.

ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

తిరుమలాయపాలెం, మర్చి 13: ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలని ఎస్సై కూచుపూడి జగదీశ్ సూచించారు. మండలంలోని పాతర్లపాడులోగల శ్రీభాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో గురువారం రైతులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేనివారు ఎక్కువగా మరణిస్తున్నట్లు అన్నారు. అనంతరం వాహనాలపై స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి కాటన్ మిల్లు మేనేజర్ కృష్ణమూర్తి, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

ఖమ్మం రూరల్: దీక్షలో పాల్గొన్న నాయకులు

ఖమ్మం రూరల్, మార్చి 13: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం ఐదవ రోజుకు చేరాయి. ఐదోరోజు దీక్షలను బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పెల్లూరి విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఎమ్మార్పీస్ జాతీయ నాయుడు కనకం జనార్ధన్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ మాలలకు ఉద్యోగాలు కట్టబెడుతూ మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపూరి వెంకటేశ్వరరావు, వంగూరి ఆనందరావు, మండల అధ్యక్షుడు ఎస్ బొందయ్య, బోయిన కృష్ణ, కిరణ్, రాములు, సురేశ్, ఉపేందర్, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, మార్చి 13: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహార దీక్షలు గురువారం మూడోరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని ఎంఎస్ఎఫ్ నాయకులు పార్శపు ఏనుక ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కనకపుడి శ్రీను, మేకల రాజా, దోర్నాల అంజి, వేల్పుల పవన్‌కల్యాణ్, మారపాక ఆశీర్వదం పుల్లయ్య, పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, మార్చి 13: ఎస్సీ వర్గీకరణకు ఏబీసీడీలుగా వర్గీకరించి అసెంబ్లీలో తక్షణం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం కొనసాగాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదూరి కిరణ్, బొక్కా వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, కొరకొప్పు ప్రసాద్, కంభంపాటి బాబురావు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, మార్చి 13: ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం తక్షణమే చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం మూడోరోజుకు చేరాయి. కార్యక్రమంలో భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కట్టకూరి సురేశ్, ఇరుకు రమేశ్, యండ్రాతి నాగరాజు, పెద్దపొంగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైరాలో..

వైరాటౌన్, మార్చి 13: వైరాలో ఎమ్మారీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు రెండో రోజూ కొనసాగాయి. రజక సంఘం జిల్లా నాయకులు సంగిపు వెంకన్న గురువారం దీక్షను ప్రారంభించారు. కోట కోటిమాదిగ, కరిశ రమేశ్ మాదిగ, మాగంటి బాబురావు మాదిగ, కారుమంచి వెంకన్న మాదిగ, కంచర్ల వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా నిలిపివేతపై ఫిర్యాదు

ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న తెట్టెలపాడు గ్రామస్తులు

తిరుమలాయపాలెం, మార్చి 13: మండలంలోని తెట్టెలపాడు గ్రామంలో రక్షిత మంచినీటి బావి నుంచి ఓ రైతు తాగునీటి సరఫరాను నిలిపివేసినందుకు గురువారం ఎంపీడీవో శిలార్ సాహెబ్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెట్టెలపాడులో రైతు ఏపూరి బాబు ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చినే భూమిలో రక్షత మంచినీటి బావి తవ్వి ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నారని అన్నారు. నాలుగు రోజుల నుంచి రైతు కుమారుడు అఖిల్ మంచినీటి బావి విద్యుత్ మోటరు ఫీజులు తొలిగించి తాగు నీటి సరఫరా నిలిపివేశాడని పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామ పెద్దలు గుంటి పుల్లయ్య, పుసులూరి సురేశ్ ఆధ్వరంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీవో గ్రామానికి వెళ్లి మంచినీటి బావిని పరిశీలించారు. రైతు అఖిల్‌తో మాట్లాడి తాగునీటి సరపరాను పునరుద్ధరించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

సత్తుపల్లి టౌన్: సన్మానిస్తున్న జిల్లా ఐసీడీఎస్ పీడీ, కూసుమంచి: ప్రశంసా పత్రాన్ని అందుకొంటున్న వాణి

సత్తుపల్లిటౌన్, మార్చి13: అంతర్జాతీయ మహిళా దినోత్సవవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు హైదరాబాద్‌లో అవార్డు పొందిన సత్తుపల్లి ప్రాజెక్టు సీడీపీవో కనకదుర్గా, ఉత్తమ సూపర్‌వైజర్ యు.మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, అంగన్‌వాడీ హెల్పర్ పద్మను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, జిల్లా ఐసీడీఎస్ పీడీ ఐ.రామ్‌గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు సూపర్‌వైజర్లు గంగాజలం, వసంత, కమల, భవానీ, రజిని, రమాదేవి, సుజాత, పలువురు అంగన్‌వాడీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా ఏవో వాణి

కూసుమంచి, మార్చి 13: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉత్తమ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలో ప్రశంసా ప్రతాలను అందజేశారు. వ్యవసాయశాఖలో కూసుమంచి ఏవోగా పనిచేస్తున్న వాణి సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

'కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి'

ఖమ్మం సిటీ, మార్చి 13: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ భారతీయ రిజర్వు బ్యాంకును కోరారు. ఈ మేరకు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ డిమాండ్‌పై ఈ నెల 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. వివిధ సంఘాల బాధ్యులు గట్టగల్ల సంజీవ, పాలకుర్తి కృష్ణ, భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం, నారపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగంలోకి తీసుకోవట్లేదు.. వేతనాలు ఇవ్వట్లేదు..'

ఖమ్మం సిటీ, మార్చి 13: టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖలో సైట్ ఇంజినీర్‌గా 23 ఏళ్లపాటు సేవలందించానని, 2017లో ఎస్ఎస్ఏ నుంచి తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో విలీనం అయిన తర్వాత మాతృశాఖకు చెందిన వారు వేతనాలు తీసుకొని తమకు ఇవ్వలేదని బాధితుడు పతాని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంటనే తనను ఉద్యోగంలోకి తీసుకోవాలని, వేతన బకాయిలు చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బస్‌పాసులు సద్వినియోగం చేసుకోవాలి

పెనుబల్లి, మార్చి 13: ఆర్టీసీ అందిస్తున్న 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాసులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి కోరారు. గురువారం మండలంలోని పేరువంచ గ్రామ పంచాయతీలో రిటైర్టు టీచర్ కీసర మోహన్‌రెడ్డి ఆర్థిక సాయంతో బస్‌పాస్‌లను ఆమె దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో అర్హులైన దివ్యాంగులు ఈ బస్‌పాస్‌తో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో 50 శాతం రాయితీ పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సిబ్బంది శ్యాంసన్, ఎం.రత్నాకర్, దాత కీసర మోహన్‌రెడ్డి, పీ.భరత్, కీసర శ్రీనివాస రెడ్డి, మురళీ, బన్నీ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రేవంత్ క్షమాపణ చెప్పాలి

ఉద్యమసారథిపై అనుచిత వ్యాఖ్యలు గర్హనీయం: వద్దిరాజు, సండ్ర

వద్దిరాజు రవీచంద్ర సండ్ర వెంకటవీరయ్య

ఖమ్మం/ సత్తుపల్లి టౌన్, మార్చి 13: ఉద్యమసారథి, రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు గర్హనీయమైనవని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గురించి సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల మాట్లాడిన పరుష పదజాలాన్ని గ